సంగారెడ్డి
నమస్తే తెలంగాణ | ఆదివారం 30 మార్చి 2025
SUNDAY, MARCH 30, 2025

కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కార్యకర్తలకు అండగా పార్టీ

ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

కొండాపూర్, మార్చి 29: కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్ ఉంటుందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం కొండాపూర్ మండలం అనంతసాగర్ గ్రామానికి చెందిన ఎల్లారం ముత్తయ్య ప్రమాదవశాత్తు మృతి చెందగా, ఆయన కుటుంబానికి సంగారెడ్డిలోని క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ సభ్యత్వం కలిగిన కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రమాదవశాత్తు కార్యకర్త మరణిస్తే రూ. 2 లక్షల ప్రమాద బీమా వారి కుటుంబానికి అందిస్తామన్నారు. ఆపదలో ఉన్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి ప్రమాద బీమా దేశంలోని ఏ పార్టీలకు కూడా లేదన్నారు అందుకు పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ప్రజల సంక్షేమం కోసం భారత రాష్ట్ర సమితి ఎల్లప్పుడు తోడుగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మ్యాకం విఠల్, మాజీ సర్పంచ్‌ల సొసైటీ చైర్మన్ రాజు, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్‌లు రఘునాథ్‌రెడ్డి. ఇంద్రారెడ్డి, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు జలీల్, బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోటీ పరీక్షల కోసం విద్యార్థులకు శిక్షణ

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: డిగ్రీ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులకు పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని శనివారం తారా ప్రభుత్వ కళాశాల కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఐసెట్ కోచింగ్‌లో భాగంగా ఎంబీఏ, ఎంసీఏలతోపాటు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ కోచింగ్ నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కేఎస్ఎస్ రత్నప్రసాద్ మాట్లాడుతూ పరీక్షల్లో విద్యార్థులు విజయం సాధించేందుకు అవసరమైన సాధనాలపై అవగాహన కల్పించనున్నట్లు వివరించారు. గణితం, ఆంగ్లం, టీఎస్‌కేసీ విభాగాల సహకారంతో శిక్షణ కొనసాగుతుందన్నారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కెరీర్ గైడెన్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ కరుణ, వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ సుజాత, డాక్టర్ శ్రీనివాసరావు, సంగీత, భావన, నాగరాణి పాల్గొన్నారు.

కొనసాగిన ఎన్ఎస్ఎస్ శిబిరాలు

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శీతాకాల శిబిరాలు శనివారం రెండో రోజు మండల పరిధిలోని కలబ్‌గూర్ చింతలపల్లి, అంగడిపేట గ్రామాల్లో కొనసాగుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రత్నప్రసాద్ మాట్లాడుతూ రెండురోజు శిబిరంలో భాగంగా విద్యార్థులు గ్రామంలో శ్రమదానం నిర్వహించారని పేర్కొన్నారు. విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సదయ్య కుమార్, జగదీశ్వర్, వాణి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లింగాపూర్‌లో నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో సాయిబాబా

నీటి ఎద్దడి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

హత్నూర, మార్చి 29: వేసవిలో గ్రామాల్లో నీటిఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డీపీవో సాయిబాబా అన్నారు. శనివారం హత్నూర మండలం లింగాపూర్ గ్రామాన్ని సందర్శించి నర్సరీ, డంపింగ్‌యార్డును పరిశీలించారు. లింగాపూర్‌లో వంద శాతం పన్నులు వసూలుచేయడంతో అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఎండాకాలం కావడంతో తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉందని, నీటి సమస్య రాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నర్సరీల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. పల్లెప్రకృతి వనాల్లో పెరుగుతున్న చెట్లు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యలోపం తలెత్తితే చర్యలు తీసుకుంచామని అధికారులను హెచ్చరించారు. పంచాయతీ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఆయన వెంట ఎంపీవో యూసుఫ్, కార్యదర్శులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, నా క్లయింట్ శ్రీ సత్యనారాయణ వేదుల గారు గొంగులూర్ గ్రామం, పుల్కల్ మండలం, సంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్ద గల ఎక. 01-00 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమి (సర్వే నెం. 156/AA1లో ఎక. 00-11 గుంటలు, సర్వే నెం. 156/AA2లో ఎక. 00-25 గుంటలు మరియు సర్వే నెం. 156/AA3/2లో ఎక. 00.04 గుంటలు విస్తీర్ణపు భూమి కలిగినది)ని దాని యజమానులు మరియు స్వాధీనదారులు శ్రీ ముడావత్ శ్రీకాంత్, తండ్రి: ముడావత్ హర్యా, నివాసం: ఇం.నెం. 5-84, గొంగ్లూర్ తాండా, గొంగులూర్ గ్రామం, పుల్కల్ మండలం, సంగారెడ్డిజిల్లా వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు మరియు పై సదరు యజమానితో పైన తెలిపిన భూమికి సంబంధించి అమ్మకం కాంట్రాక్ట్‌కు సంబంధించి అన్యాక్రాంతం చేయుటకు ముందుకు సాగుతారు. ఎవరికైనా పై సదరు ఆస్తులపై ఏవేని క్లెయిమ్‌లు, ప్రయోజనాలు లేదా పై సదరు యజమానితో ప్రతిపాదిత అమ్మకం కాంట్రాక్ట్‌కు సంబంధించి ఏవేని అభ్యంతరాలు కలిగి ఉన్నచో ఈ నోటీస్ ప్రచురణ తేదీ నుండి 3 (మూడు) రోజుల్లోగా దిగువ సంతకందారుకు వ్రాతపూర్వకంగా తెలియజేయవలెను. లేనిచో, పై సదరు ఆస్తులపై ఏవిధమైన క్లెయిమ్‌లు, ప్రయోజనాలు లేదా అమ్మకం కాంట్రాక్ట్‌కు సంబంధించి ఏవిధమైన అభ్యంతరాలు లేవని భావించబడును మరియు పైన తెలిపిన స్థిరాస్తులకు సంబంధించి పార్టీల మధ్య అవసరమైన రిజిస్టర్డ్ డీడ్స్ మరియు డాక్యుమెంట్లు అమలు చేయబడతాయి.

సం/- M/s VSK అండ్ CO, అడ్వకేట్స్
5బి, 5వ అంతస్తు, సూర్యా సైబర్ స్పేస్, మాదాపూర్, మెట్రో పిల్లర్ నెం. సి1762, హైదరాబాద్-500 081,
7331144558
హైదరాబాద్, 30-03-2025.

Dt: 28-03-2025

IN THE COURT OF THE HON'BLE MACT CUM III ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT : AT : L.B.NAGAR
M.V.O.P.No. 420 OF 2020

Between:
Kothapally Narsamam & another ...Petitioners
AND
Yellappa Pallapu & others ...Respondents
To
1. Yellappa Pallapu, S/o. Venkappa, Aged about 50 years, Occ: Business, R/o. H.No. 2-4-342, Bagreddypally, Zaheerabad, Medak District, T.S. (Owner of the Lorry bearing No. AP 12 U 7716).
2. Pentaiah, S/o. Ramulu, Aged about 47 years, Occ: Driver, R/o. H.No. 2-4-179, Bagreddypally, Zaheerabad, Medak District, T.S. (Driver of the Lorry bearing No. AP 12 U 7716).

(...Respondents No. 1 & 2)

Please take Notice that the above named petitioner filed the above M.V.O.P.No. 420 of 2020. U/sec. 166 of the MV Act-1988 and Rules 475/1B of A.P.M.V. Rule 1989 and the Hon'ble Court Ordered notice to you No. 1 & 2 and the same case is posted for your appearance i.e., Respondents No. 1 & 2. If you fail to appear on **22-04-2025 at: 10.30 A.M.** before the above said Hon'ble Court in person or through an advocate the matter will be decided ex-parte.

//BY ORDER OF THE COURT//
S.VENKAT REDDY,
P.GUNDREDDY, Advocates
Flat No. 507, Vijaya Sri Sai Elysium, Margadarshi Colony, R.K.Puram, Saroornagar, Ranga Reddy District, Hyderabad,
Cell No. 9848024023 & 9959640245.

పట్టుబడిన ఇసుకకు వేలం పాట నిర్వహిస్తున్న కంది రెవెన్యూ అధికారులు

పట్టుబడిన ఇసుక బహిరంగ వేలం

కంది, మార్చి 29: మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను సీజ్ చేసి తహసీల్ కార్యాలయ ఆవరణలో నిల్వ ఉంచారు. ఈ ఇసుకకు శనివారం రెవె న్యూ అధికారులు బహిరంగ వేలం నిర్వహించారు. తహసీల్దార్ విజయలక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ మల్లయ్య సమక్షంలో నిర్వహించిన వేలంలో ఐదుగురు పాల్గొన్నారు. ప్రభుత్వ పాటగా రూ.2లక్షలుగా నిర్ణయించి పాటను ప్రారంభించారు. జహీరాబాద్‌కు చెందిన వ్యక్తి రూ.5 లక్షల 80 వేలకు దక్కించుకున్నాడు. డబ్బులు డీడీ రూపంలో చెల్లించి ఇసుకను తీసుకెళ్లనున్నారు.


గోల్డ్‌మెడల్ అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం

సదాశివపేట, మార్చి 29: సదాశివపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 41వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్‌మెడల్స్ ప్రదానం చేశారు. ప్రిన్సిపాల్ బంగ్లా భారతి కళాశాల నివేదికను వినిపించి కళాశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అందిస్తున్న కోర్సులను వివరించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన పైలంపిల్లగా దర్శకుడు, రచయిత ఆనంద్ గుర్రం ఫిల్మ్ అండ్ ఫొటోగ్రఫీ క్లబ్‌ను ప్రారంభించి త్వరలో సినిమా రంగానికి సంబంధించిన అంశాలపై అవగాహన సదస్సు నిర్వహిస్తామని చెప్పారు. ముఖ్య అతిథులుగా సంగారెడ్డి తారా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కేఎస్ఎస్ రత్నప్రసాద్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణాబాయి హాజరయ్యారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సిద్దులు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శరవయ్య, మురళీకృష్ణ, శకుంతల, సావిద్య, రాజిరెడ్డి, మంజుల, గోల్డ్ మెడల్ దాతలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బడీడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలి

కలెక్టర్ వల్లూరు క్రాంతి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలందరినీ చేర్పించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ అధ్యక్షతన శనివారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణ, వెనుకబడిన తరగతుల, గిరిజన, దళిత వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో మెరుగైన వసతుల కల్పన కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న వసతులను వివరించారు. ఉపాధి కల్పనలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్ అమలు, స్టైఫండ్, ఉపకార వేతనాల పంపిణీ అమలులో సాంకేతిక సమస్యలు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన భూముల రక్షణ, అక్రమ, ఆక్రమణలను అరికట్టి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ హాస్టళ్లలో ఆహార నాణ్యతపై సమీక్షించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే దాడులను అరికట్టేందుకు తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలు, బాధితులకు ప్రభుత్వ సహాయం, పోలీసు స్టేషన్లలో ఫిర్యాదుల స్వీకరణ, విచారణలో పారదర్శకతతో బాధితులకు న్యాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవరావు, సంక్షేమ శాఖల అధికారులు అఖిలేశ్‌రెడ్డి, జగదీశ్, ఆర్డీవోలు, డీఎస్పీలు, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మాధురి

216 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

అదనపు కలెక్టర్ మాధురి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: యాసంగి ధాన్యం కొనుగోలుకు అవసరమైన ఏర్పాట్లను జిల్లాలో పూర్తి చేసినట్లు జిల్లా అదనపు కలెక్టర్ మాధురి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్ల ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 216 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో 195 ధాన్యం కొనుగోలు కేంద్రాలు దొడ్డు రకం, 21 కొనుగోలు కేంద్రాలు సన్న రకం ధాన్యం కోసం ఏర్పాటు చేసినట్లు వివరించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో 93 ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఐకేపీ ఆధ్వర్యంలో 89, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 33 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్పీ సంజీవ రావు, డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి, డీఎస్‌వో, జిల్లా పౌర సరఫరాల శాఖ మేనేజర్ అంబదాస్ రాజేశ్వర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి కాశీ విశ్వేశ్వరుడి ఉత్సవాలు

గర్భగుడిలో కొలువుదీరిన అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వర స్వామి

చౌటకూర్, మార్చి 29: చౌటకూర్‌లో వెలసిన అతి పురాతనమైన అన్నపూర్ణ కాశీ విశ్వేశ్వర స్వామి కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారంగా నిలుస్తున్నారు. 925 ఏండ్ల క్రితం నాటి ఆలయం ఉత్సవాలకు ముస్తాబయింది. ఏటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రారంభమయ్యే జాతర మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగనున్నది. గ్రామం నడిబొడ్డున రెండున్నర ఎకరాలకుపైగా సువిశాల విస్తీర్ణంలో ఆహ్లాదరకమైన వాతావరణంలో ఆలయం అలరారుతున్నది. ఆలయం వెనుక వైపున కోనేరును పటిష్టమైన రాళ్లతో నిర్మించారు. ప్రస్తుతం కోనేరు ధ్వంసమై శిథిలావస్థకు చేరుకున్నది.

నేటి నుంచి రథోత్సవాలు...

విశ్వావసు నామ సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి ఆదివారం ఉగాదిని పురస్కరించుకొని రథోత్సవాలు ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. 30వ తేదీన ఉదయం ధ్వజారోహణము, అభిషేకము, పంచాంగ శ్రవణం, బండ్లు తిరుగుట, రాత్రికి స్వామి వారి రథోత్సవం, 31న పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్లతోపాటు ఇతర గ్రామ దేవతలకు బోనాలు తీయడం, రాత్రికి అగ్ని గుండాలు, ఏప్రిల్ 1న గోపాల కాలువలు, పాచి బండ్లు తిరుగుట, రాత్రికి రథము తిరిగి వచ్చుట, లంకా దాహనము వంటి కార్యక్రమాలు జరుగనున్నాయి. ఉత్సవాలు ముగిసిన మరుసటి రోజు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ చేపట్టనున్నారు.

కేతకీ, దత్తగిరిలో మంత్రి ప్రత్యేక పూజలు

పూజలు చేస్తున్న మంత్రి దామోదర

ఝరాసంగం, మార్చి 29: శని అమావాస్యను పురస్కరించుకొని దక్షిణకాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగం కేతకీ సంగమేశ్వరాలయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం ఆలయ రాజగోపురం ఎదుట అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల మధ్య పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పార్వతి సమేత సంగమేశ్వర స్వామికి అభిషేకం, మంగళహారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం బర్దీపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలోని శనైశ్వర స్వామిని దర్శించుకుని తైలాభిషేకం, శని యజ్ఞం, పూర్ణాహుతి, జ్యోతిర్లింగాలకు రుద్రభిషేకం, దత్తాత్రేయ స్వామి వారికి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కేతకీ ఆలయ ఈవో శివరుద్రప్ప, ఆశ్రమ పీఠాధిపతి అవధూతగిరి మహారాజ్ మంత్రికి శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. కేతకీ ఆలయ పరిసరాల్లో దుర్వాసన వస్తుంటే ఏం చేస్తున్నారంటూ ఆలయ అధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. బ్రిడ్జి నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపించాలంటూ సూచించారు. ఆశ్రమ కమిటీ సభ్యులు ఆశ్రమ అభివృద్ధి కోసం సహకరించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఏడాకులపల్లి శివారులోని సప్తపూరి శనిఘాట్‌ను భక్తులు సందర్శించి శనైశ్వరుడికి తైలాభిషేకం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి బలి

ఫాంహౌస్‌లో తెగిపడిన 11కేవీ విద్యుత్ వైరు(ఇన్‌సెట్‌లో) నర్సింహారెడ్డి (ఫైల్)

జహీరాబాద్, మార్చి 29: వ్యవసాయ ఫాంహౌస్‌లో తెగిపడిన విద్యుత్ వైరుకు తగిలి ఓ వ్యక్తి షాక్‌కు గురయ్యాడు. విద్యుత్ వైర్లు కింద పడడంతో చెలరేగిన మంటల్లోనే కాలి బూడిదయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలంలోని చిరాగ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని గోవింద్‌పూర్‌లో శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. చిరాగ్‌పల్లి పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. మొగుడంపల్లి మండలంలోని గోపాన్‌పల్లికి చెందిన గాజుల నర్సింహారెడ్డి (50) మూడు నాలుగు రోజులుగా మండలంలోని గోవింద్‌పూర్ గ్రామ శివారులోని డాక్టర్ ఉషాకిరణ్ ఫాంహౌస్‌లో పనిచేస్తున్నాడు. రోజు వారి పనిలో భాగంగా శనివారం ఉదయం ఫాం హౌస్‌కు వెళ్లాడు. ఫాం హౌస్‌లో ప్రమాదవశాత్తు 11కేవీ విద్యుత్ వైరు తెగి కింద పడిపోయింది. దీంతో మంటలు చెలరేగడంతో ఆర్పేందుకు వెళ్లగా తెగిపడిన విద్యుత్ వైరుకు తగలడంతో షాక్ కొట్టింది. దీంతో పక్కనే మంటల్లోకి పడిపోవడంతో పూర్తిగా కాలి బూడిదయ్యాడు. విషయం తెలిసిన కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని బోరునా విలపించారు. చిరాగ్‌పల్లి పోలీసులు సిబ్బందితో హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడికి భార్య, కూతురు మనుమరాలు ఉన్నట్లు సమాచారం. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

అన్ని మండలాల్లో విజయ డెయిరీ ఏర్పాటు

విజయ డెయిరీ పార్లర్‌ను ప్రారంభిస్తున్న చైర్మన్ అమిత్‌రెడ్డి కలెక్టర్ వల్లూరు క్రాంతి, సంస్థ ఎండీ చంద్రశేఖర్ రెడ్డి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాల్లో విజయ డెయిరీ ఉత్పత్తులను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి పేర్కొన్నారు. తెలంగాణ పాడి పరిశ్రమాభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్, విజయ డెయిరీ ఆధ్వర్యంలో శనివారం బైపాస్ రోడ్డులోని జిల్లా మహా సమాఖ్య భవన సముదాయం, ప్రభుత్వ వైద్య కళాశాలలో విజయ డెయిరీ పార్లర్‌ను సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విజయ ఉత్పత్తులు నాణ్యమైనవని, ప్రజలు విజయ పాలు, పాల పదార్థాలను వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. సంస్థ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హైదరాబాద్ నుంచి జిల్లాకు వాహనాలను ఏర్పాటు చేసి విజయ పాలు, పాల ఉత్పత్తులను సరఫరా చేస్తామని తెలిపారు. రాజీవ్ యువ వికాసం ద్వారా విజయ డెయిరీ పార్లర్లను ఏర్పాటు చేయవచ్చన్నారు. మార్కెట్‌లో నకిలీ విజయ పాలు లభిస్తున్నాయని, ప్రజలు విజయ తెలంగాణ ఉత్పత్తులనే వాడాలని కోరారు. కార్యక్రమంలో లబ్ధిదారులు, డెయిరీ ఉద్యోగులు, పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

నల్ల కలెక్షన్ ఇవ్వడం లేదంటూ రోడ్డుపై ఖాళీ బిందెలు డ్రమ్ములతో నిరసన తెలుపుతున్న సురేశ్ కుటుంబం

నల్లా కనెక్షన్ కోసం రోడ్డెక్కిన కుటుంబం

జిన్నారం, మార్చి 29: బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఒక కుటుంబానికి మిషన్ భగీరథ నల్ల కలెక్షన్ ఇవ్వకపోవడంతో బాధిత కుటుంబీకులు రోడ్డుపై ఖాళీ బిందెలు డ్రమ్ములతో నిరసన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీకి అన్ని పన్నులు చెల్లిస్తున్నా నల్ల కలెక్షన్ ఇవ్వకుండా మిషన్ భగీరథ సిబ్బంది ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీకి చెందిన సురేశ్ కుటుంబీకులు ఆరోపించారు. నేను, మా అన్న ఒకే ఇంట్లో వేర్వేరుగా ఉంటున్నా ఒకే గేటు ఉండడంతో సదరు సిబ్బంది ఒక గేటుకు రెండు కనెక్షన్లు ఇవ్వమంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మేము విడివిడిగా పన్నులు చెల్లిస్తున్నామని చెప్పినా వినిపించుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. వారం రోజులుగా తాగునీరు లేకపోవడంతో తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని సురేశ్ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. నల్ల కలెక్షన్ ఇప్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఘనంగా కిండర్ గార్డెన్ వేడుకలు

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: శాంతినగర్ సెయింట్ ఆంథోనీస్ పాఠశాలలో శనివారం కిండర్ గార్డెన్ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో లీడ్ స్కూల్ సీనియర్ అకడమిక్ అడ్వైజర్ వరలక్ష్మి, ఆంథోనీస్ పాఠశాల డైరెక్టర్ విజయ్‌కుమార్‌రెడ్డి హాజరై విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో నాణ్యమైన విద్యను అందించాలనే తమ దృక్పథాన్ని విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేట్ పత్రాలను ప్రదానం చేశారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

53వ రోజుకు చేరిన నిరాహార దీక్షలు


రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న అనంతారం రెడ్డిసంఘం సభ్యులు

గుమ్మడిదల, మార్చి29: ప్యారానగర్ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్షలు, ఆందోళనలు, నిరసనలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించదా..? అని జేఏసీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం గుమ్మడిదలలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలో అనంతారం రెడ్డిసంఘం సభ్యులు పాల్గొన్నారు. నల్లవల్లి, కొత్తపల్లి, ప్యారానగర్ గ్రామాల్లో డంపింగ్‌యార్డును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. జేఏసీ నాయకులు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమార్‌గౌడ్, మాజీసర్పంచ్ చిమ్ముల నర్సింహారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు సదానందరెడ్డి, మంద భాస్కర్‌రెడ్డి, దోమడుగు బాల్‌రెడ్డి దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ప్యారానగర్‌లో జీహెచ్ఎంసీ ఏర్పాటు చేస్తున్న డంపింగ్ యార్డు వల్ల వాతావరణం, పొలాలు పూర్తిగా కలుషితమై పంటలు పండక ఉపాధి కోల్పోతామన్నారు. వాతావరణం కలుషితం కావడం వల్ల ఇక్కడి ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు వీరారెడ్డి, ఊట్ల యాదిరెడ్డి, గోసుకొండ సాయిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, విప్ప కరుణాకర్‌రెడ్డి, పోచుగారి మోహన్‌రెడ్డి, ఆంజనేయులు, రవీందర్‌రెడ్డి, కుమ్మరి ఆంజనేయులు, మన్నె రామకృష్ణ, కొరివి సురేశ్, కొత్తపల్లి మల్లేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

సెంట్రల్ జైలులో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్జి భవానీచంద్ర

సెంట్రల్ జైలును తనిఖీ చేసిన జడ్జి

కంది, మార్చి 29: కందిలోని సెంట్రల్ జైలును శనివారం జిల్లా జడ్జి భవానీచంద్ర తనిఖీ చేశారు. జైలులోని సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. బ్యారక్లు, గదులు, టాయిలెట్లు, వంటగది, ఖైదీలకు వడ్డించే భోజనాన్ని పరిశీలించారు. ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమయానికి బెయిల్స్, ములాఖత్ అందుతున్నాయా అని తెలుసుకున్నారు. అవసరం ఉన్న ఖైదీలకు ఉచిత న్యాయసేవలు అందిస్తామని తెలిపారు. లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను పరిశీలించారు. న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రమేశ్, సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్‌రాయ్, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఏడీ రవీంద్రప్రసాద్‌ను సన్మానిస్తున్న ఉమ్మడి జిల్లా గొర్రెల పెంపకందారుల సంఘం నాయకులు

పశుసంవర్ధక శాఖ ఏడీకి సన్మానం

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 29: పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ రవీంద్రప్రసాద్‌ను శనివారం సంగారెడ్డిలో ఉమ్మడి మెదక్ జిల్లా గొర్రెల పెంపకందారుల సహకార సంఘం మాజీ డైరెక్టర్ పెద్దగొల్ల నగేశ్ కురుమ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రైతులు, గొర్రెల పెంపకందారులకు అందించిన సేవలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తొగర్పల్లి రాజు, కొత్తగొల్ల మల్లేశం, ఏల్కొటి రాజు, ప్రభాకర్ పాల్గొన్నారు.